ప్రజాశక్తి

ఆదివారం 13 ఏప్రిల్ 2025 | 5 | అనంతపురం

ఇంటర్ ఫలితాల్లో మెరుగుదల

◆ ద్వితీయ సంవత్సరంలో అనంత 13వ స్థానం

◆ సత్యసాయి 21వ స్థానం

◆ సత్తా చాటిన ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఇంటర్మీడియట్ ఫలితాలు శనివారం నాడు విడుదల అయ్యాయి. ఇందులో అనంతపురం జిల్లా కొంత మెరుగ్గా ఉండగా సత్యసాయి జిల్లా వెనుకబడింది. ద్వితీయ సంవత్సరంలో అనంతపురం జిల్లా రాష్ట్రంలో 13వ స్థానంలో ఉండగా, సత్యసాయి జిల్లా 21వ స్థానంలో నిలిచింది. మొదటి సంవత్సరంలో అనంతపురం జిల్లా 17వ స్థానంలో నిలిచింది. సత్యసాయి జిల్లా 24వ స్థానంలో నిలిచింది. గతేడాదితో పోలిస్తే ఫలితాల్లో కొంత మెరుగుదల ఉంది. రాష్ట్రంలో మాదిరిగానే జిల్లా స్థాయి ఫలితాల్లో బాలుర కంటే బాలికలే ఉత్తీర్ణత శాతం అధికంగా ఉంది. ఈ ఫలితాల్లో ప్రయివేటు కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ రెసిడెన్సియల్ కళాశాల ఉత్తీర్ణత శాతం అధికంగా ఉండటం విశేషం. 6 అంబేద్కర్ గురుకుల కళాశాలలు ఆరింటిలో వంద శాతం ఉత్తీర్ణత ఉంది. మార్కులు కూడా ప్రయివేటు కళాశాలల విద్యార్థులతో పోటీపడి సంక్షేమ కళాశాలల్లోని విద్యార్థులకు వచ్చాయి.

అనంతపురం జిల్లాలో మొదటి సంవత్సరం పరీక్ష 22,824 మంది రాస్తే 14,439 మంది పాసయ్యారు. 63 శాతం ఉత్తీర్ణత ఉంది. అదే సత్యసాయి జిల్లాకు సంబంధించి 11,173 మంది పరీక్ష రాస్తే 6368 మంది పాసయ్యారు. 57 శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో అనంతపురం జిల్లాలో 19,541 మంది పరీక్ష రాశారు. ఇందులో 15,632 పాసయ్యారు. 80 శాతం ఉత్తీర్ణత శాతముంది. సత్యసాయి జిల్లాలో ద్వితీయ సంవత్సరం పరీక్ష 8952 మంది రాశారు. ఇందులో 6986 మంది ఉత్తీర్ణులయ్యారు. 78 శాతం ఉత్తీర్ణత ఉంది.

సత్తా చాటిన గురుకుల విద్యా సంస్థల విద్యార్థులు

ఉమ్మడి అనంతపురం జిల్లాలో అంబేద్కర్ గురుకుల కళాశాలల విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షల్లో సత్తా చాటారు. జిల్లాలో 13 కళాశాలలుండగా ఆరింటిలో వంద శాతం ఉత్తీర్ణత వచ్చింది. నాలుగు కళాశాలల్లో 97 శాతం రాగా తక్కిన వాటిల్లో 91 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు డిసిఒ కె.జయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో కురుగంటకు చెందిన రమణి అనే విద్యార్థిని ఎంపిసి ద్వితీయ సంవత్సరంలో 982 మార్కులు సాధించింది. అదే కళాశాలలో గ్రీష్మా అనే బాలిక బైపిసిలో 985 మార్కులు సాధించింది. సిఇసిలో సుచరిత 957 మార్కులొచ్చాయి. బ్రహ్మసముద్రం కళాశాలలో హాసినీకి హెచ్ఇసిలో అత్యధికంగా 850 మార్కులొచ్చాయి.

శ్రీసత్యసాయి జిల్లా లో ఎంపీసీలో 980 సాధించిన పూలకుంట మధు

రైతుబిడ్డ ప్రతిభ

చిలమత్తూరు : శ్రీ సత్య సాయి జిల్లా చిలమత్తూరు మండలం తుమ్మలకుంట గ్రామానికి చెందిన పూలకుంట బిందు ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటింది. తుమ్మలకుంట గ్రామానికి చెందిన రైతు భాస్కర్ రెడ్డి, సరిత దంపతుల కుమార్తె పూలకుంట బిందు మండల కేంద్రంలోని డివిఅండ్ఆర్ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో 980 మార్కులు సాధించి జిల్లా టాపర్‌గా నిలిచింది. విద్యార్థినిని కళాశాల ప్రిన్సిపల్ భీముడు నాయక్, గ్రామస్తులు అభినందించారు. మొదటి సంవత్సరం ఎంపిసి విభాగంలో కొత్తచెరువుకు చెందిన వర్షిణి 466 మార్కులతో జిల్లా టాపర్‌గా నిలిచింది.

2022 నుంచి మొదటి సంవత్సరం

సంవత్సరం	పరీక్షకు హాజరైనవారు	పాసైనవారు	శాతం
2022	30356	13878	46
2023	25249	14504	57
2024	21826	13115	60
2025	22824	14439	63

2022 నుంచి ద్వితీయ సంవత్సరం

సంవత్సరం	పరీక్షకు హాజరైనవారు	పాసైనవారు	శాతం
2022	28110	15441	55
2023	25126	16943	67
2024	15653	12210	78
2025	19541	15632	80

'కంపెనీలకు వరం...రైతులకు శాపం'

◆ సోలార్ విద్యుత్ ఉత్పత్తి పేరుతో రైతులకు నష్టం

◆ ఎపి రైతు సంఘం రాష్ట్ర నాయకులు వి.రాంభూపాల్

◆ సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటుపై అనంతలో సదస్సు

సదస్సులో ప్రసంగిస్తున్న ఎపి రైతుసంఘం రాష్ట్ర నాయకులు వి.రాంభూపాల్

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు కంపెనీలకు వరంగా మారనుండగా రైతులకు శాపంగా పరిణమించాయని ఎపి రైతు సంఘం రాష్ట్ర నాయకులు వి.రాంభూపాల్ పేర్కొన్నారు. 'విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు రైతుకు శాపమా... వరమా అన్న అంశంపై ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో శనివారం అనంతపురం ప్రెస్‌క్లబ్‌లో శనివారం సదస్సు నిర్వహించారు. ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుల్లో ఎపి రైతుసంఘం రాష్ట్ర నాయకులు వి.రాంభూపాల్ ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు. విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు పేరుతో రాష్ట్రంలోని ఉమ్మడి అనంతపురం, కర్నూలు, కడప, ప్రకాశం జిల్లాల పరిధిలో పెద్దఎత్తున భూములను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టేందుకు సిద్ధమైందని తెలిపారు. 38 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు కోసమని 1.90 లక్షల ఎకరాల భూమిని కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తోందన్నారు. ఇందులో అదానీకి 75 వేల ఎకరాలు కాగా, అంబానికి 46,555 ఇవ్వాలన్న ప్రతిపాదనలున్నట్టు వివరించారు. ఈ భూములన్నింటినీ లీజుల పేరుతో ఇవ్వనున్నట్టు చెప్పారు. ఏడాదికి ఎకరానికి రూ.30 వేల చొప్పున లీజు ఇవ్వనున్నట్టు ప్రభుత్వం చెబుతోందన్నారు. ఆ భూములకు ఎటువంటి రక్షణ అన్నది మాత్రం ప్రశ్నార్థకంగానే ఉందని చెప్పారు. లీజుకు తీసుకున్న భూములను కంపెనీలు బ్యాంకుల్లో తనఖా పెట్టి రుణం పొందుతున్నాయన్నారు. కంపెనీలు రుణం చెల్లించకుంటే రైతు భూముల పరిస్థితి ఏమిటన్నది తెలియడం లేదని చెప్పారు. ఇప్పుడు లీజు కుదుర్చుకుంటున్నది 30 సంవత్సరాలకు అని తెలిపారు. 30 సంవత్సరాల తరువాత భూములు వెనక్కి ఇస్తే ఎవరి హద్దులు ఏమిటో కూడా తెలియని స్థితి ఉంటుందని పేర్కొన్నారు. ఇంత పెద్దఎత్తున సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు ద్వారా వచ్చే పర్యావరణ సమస్యలను ప్రభుత్వం పట్టించుకుంటున్న దాఖలాల్లేవని తెలిపారు. రాజస్థాన్‌లో ఈ రకంగా ఏర్పాటైన విద్యుత్ ఉత్పత్తి కేంద్రంపై పరిశీలన జరుపగా ఉష్ణోగ్రతల్లో తేడాలున్నాయని తెలిసిందని వివరించారు. ఇక్కడా అటువంటి వాతావరణ మార్పులొస్తే ప్రజలకు ఇక్కట్లు తప్పవని తెలిపారు. ఇవి చాలావన్నట్టు పంప్డ్ స్టోరేజీ పద్ధతుల్లో నీటి వసతి ఉన్న చోట ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధమైందన్నారు. అతి తక్కువగా నీటి వసతి ఉన్న అనంతపురం, కర్నూలు, కడప జిల్లాల్లోనే వీటి ఏర్పాటుకు ప్రయత్నాలు సాగుతుండటం గమనార్హమన్నారు. ఉన్న కొద్దిపాటి నీళ్లను వీటికి వినియోగిస్తే వ్యవసాయం పరిస్థితి ఏమిటన్నది ప్రశ్నార్థకంగా ఉందన్నారు. ఇప్పటికే ఏర్పాటైన ఎన్‌పికుంటలో చూస్తే స్థానికంగా ఉపాధి లభించిన దాఖలాలు లేవన్నది స్పష్టమైందన్నారు. ఏ రకంగా చూసినా విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు కార్పొరేట్లకు కాసులు కురిపించేవిగా ఉండగా రైతులకు నష్టం చేకూర్చే విధంగా ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు ఎస్ఎం.బాషా, ఎపి రైతు సంఘం సత్యసాయి జిల్లా అధ్యక్షులు హరి, ఎపి కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం.బాలరంగయ్య, ఉపాధ్యక్షులు విరూపాక్షి, రాజారాంరెడ్డి, బిహెచ్.రాయుడు, నాయకులు చెన్నారెడ్డి, వలి, సుధాకర్, పోతులయ్య, కదిరప్ప, ఎంకె.వెంకటరెడ్డి, శ్రీనివాసులరెడ్డి, వెంకి, రాహుల్, సువర్ణమ్మ, నాగమ్మ, రైతులు పాల్గొన్నారు.

అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులతో నలందా యాజమాన్యం, అధ్యాపకులు

నలంద విద్యార్థుల విజయకేతనం

ప్రజాశక్తి-అనంతపురం

ఇంటర్మీడియట్ ఫలితాల్లో అనంతపురం నలందా విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. సీనియర్ ఫలితాలకు సంబంధించి ఎంపీసీ విభాగంలో పి.హర్షిత చౌదరి 985, ఏ.గగన 985 మార్కులతో కళాశాల టాపర్లుగా నిలిచారని ప్రిన్సిపాల్ ఖాజీబాబు తెలిపారు. వీరితో పాటు ఎంపీసిలో కె.సాయి అక్షయ్ 984, నాగతేజ 984, జి.షణ్ముఖి 980, ఎస్.మహిత 980, ఎంఈసీలో బి.శబరినాథ్ 969, డి.ఫర్జాన 959, సీఈసీలో డి.శివకుమార్ 960, బి.పల్లవి 949, టి.నివేదిత 948, బైపీసీ విభాగంలో టిఎం.పల్లవి 970, బి.ఇందు 964 మార్కులు సాధించారు.

జూనియర్ ఇంటర్ ఫలితాలకు సంబంధించి ఎంపీసీ విభాగంలో శ్రీ కనిష్క 465, టి.క్రిష్ణ ప్రణీత్ రెడ్డి 463, ఎ.అజయ్ కుమార్ 462, వై.అనిల్-462 ఎస్.జ్యోతిక 460, ఎంఈసిలో పి.గగనశ్రీ, కె.నిషాన్ 478, ఆర్.అదిత్ జైన్ 474, బైపీసీలో జి.అశోక్ 426, సీఈ సీలో పి.లక్ష్మి 472, బి.మహేశ్వరి 463, ఉమా మహేశ్వరి 460 మార్కులు సాధించింది. ఉత్తమ ప్రతిభను కనబరచిన విద్యార్థులను ప్రిన్సిపాల్స్ ఎం.ఖాజీబాబు, జె.వినోద్ బాబు, రీజినల్ హెడ్ కేతినేని మాధవరావు, నలంద విద్యాసంస్థల ఛైర్మన్ అట్లూరి విజయ బాబు అభినందించారు.

'శ్రీ మేధా' సత్తా

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం నగరంలోని జీరో క్రాస్‌లో ఉన్న శ్రీ మేధా జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. జూనియర్ ఎంపిసి విభాగంలో ఆర్.సుమిత్ర 460, ఎంఇసిలో విభాగంలో కె.సాయితేజ 479 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపిసిలో మోతీలాల్‌నాయక్ 946, ఓ.మహేష్ 736, ఎంఇసిలో సి.అరవన్ కుమార్ 955, ఎన్.మాసూరవలి 929మార్కులు సాధించారు. కళాశాల ప్రారంభం నుంచి అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నట్లు కళాశాల ఛైర్మన్ బి.రాధిక, డైరెక్టర్స్ టి.శ్రీధర్‌లు తెలియజేశారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఛైర్మన్, డైరెక్టర్లు, కళాశాల ప్రిన్సిపల్ మనోజ్ కుమార్ అభినందించారు.

'మాస్టర్స్' విజయదుందుభి

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం నగరంలోని మాస్టర్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో విజయకేతనం ఎగురవేశారని డైరెక్టర్స్ నరేంద్ర, వెంకటరెడ్డి, రవీంద్ర రెడ్డి తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో సి.శ్రావణి 981 పి.సాయి జస్వంత్ 980, వై.గౌతమీ 979, మార్కులు సాధించి టాపర్స్‌గా నిలిచారు. బైపీసి విభాగంలో ఆర్.పల్లవి 967, ఎండి.నవీన్ 962, ఆర్.భవ్య 961 మార్కులు సాధించారు. సీఈసీ విభాగంలో ఎం. పూర్ణిమ 947 జి.ఆశ్రిత 934 మార్కులు సాధించారు.

జూనియర్ ఇంటర్ లో...

జూనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో సి.దివ్య సాయి 463, కె.రూబీనా 463, బి.సాయి వర్షిత 462, జి.పెద్ది రెడ్డి 461, బి.హర్షవర్ధన్ 461 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో జి.జ్యోతి 427, డి.సమీరా 409 మార్కులు సాధించి బైపీసీ టాపర్స్ నిలిచారు. సీఈసీ విభాగంలో డి.తనుశ్రీ 449, పి.మంజుల 419 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు.

'ప్లాస్మా' విద్యార్థుల హవా





ప్రజాశక్తి అనంతపురం సిటీ

నగరంలోని రెండవ రోడ్‌లో గల ప్లాస్మా కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. బైపీసీ గ్రూప్‌లో ఎం.మదన్ 984, పి.శివగణేష్ 978, ఎస్.ముస్కాన్ మైషా 974, సందనం శామ్యూల్ అభిషేక్ 965, కండ్లపల్లి మహిధర్ 955 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ముస్తాక్ అహ్మద్, ప్రిన్సిపాల్ నాగేంద్రబాబు గుప్తా మాట్లాడుతూ తమ కళాశాలలో ప్రతి విద్యార్థి మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకుని బోధిస్తామన్నారు.

ఆరోపణలన్నీ అవాస్తవాలే..!

ఐదేళ్లుగా అవినీతి మచ్చలేకుండా పీపీగా పని చేశా - జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాచమల్లు హరినాథ్ రెడ్డి

విలేకరులతో మాట్లాడుతున్న జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాచమల్లు హరినాథ్ రెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం

ఇటీవల న్యాయవాది ఫయాజ్ తనపై చేసిన ఆరోపణలన్నీ అవాస్తవాలని, అందులో ఎలాంటి సత్యం లేదని జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాచమల్లు హరినాథ్‌రెడ్డి తెలియజేశారు. ఓ కేసు విషయంలో రాజీ కావాలని తాను బెదిరించానని తనపై వచ్చిన ఆరోపణల అంశంపై శనివారం నాడు ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ ఫయాజ్ అనే వ్యక్తి ఒక జూనియర్ న్యాయవాది అన్నారు. అతని తండ్రి దాదాపీర్ ఎస్ఐగా పని చేస్తున్నారని, ఆయనపై అనేక అవినీతి ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. ఏసీబీ కేసులు కూడా ఉన్నాయన్నారు. తండ్రీకుమారులు ఇద్దరి అవినీతికి అంతులేదన్నారు. బ్రాహ్మణపల్లి వద్ద ఉన్న స్కంద వెంచర్‌లో ధనలక్ష్మి అనే మహిళ కుమారుడిని రోనియా అనే మహిళ హత్య చేయగా ఈ కేసు విషయంలో తాను పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఉన్నట్లు వెల్లడించారు. ఈ కేసులో రాజీ కావాలని రోనియా తరపున వాదిస్తున్న ఫయాజ్, మరో న్యాయవాది హనుమంతు పిపి ఆఫీసుకు వచ్చారన్నారు. పిపి క్లర్క్ మనోజ్ సమక్షంలో రూ.5లక్షలకు రాజీకావాలని ధనలక్ష్మిని వేడుకున్నారని తెలిపారు. అందుకు ఆమె రోనియాపై నమ్మకంలేదని చెప్పగా, రూ.నాలుగు లక్షలు తమ వద్ద ఉన్నాయని కేసు వాయిదా వేయించాలని ఫయాజ్‌తో పాటు హనుమంత నాయక్ అనే న్యాయవాదులు కోరినట్లు వివరించారు. ఆ తర్వాత ఇదే విషయాన్ని జిల్లా జడ్జికు ధనలక్ష్మి వివరించారన్నారు. ఒప్పందం ప్రకారం డబ్బులు ఇవ్వకుండా మరో సాక్షిని రాజీ చేసుకుని, ఆ డబ్బులు వీరే తీసుకుని కేసు బలహీనంగా ఉన్నందున కేసు నడుపుతామని ముందుకు వచ్చారని ధనలక్ష్మి తెలిపిందన్నారు. ఈ విషయాన్ని కోర్టులో ధనలక్ష్మి చెప్పగా, తనపై కక్ష పెంచుకుని ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని పిపి తెలిపారు. డిసెంబర్ 21న ముఖ్యమంత్రి, హైకోర్టు చీఫ్ జస్టిస్, ఇతర ప్రముఖులందరికీ తన మీద ఫిర్యాదు చేసిన వీరు జిల్లా జడ్జికి ఎందుకు ఫిర్యాదు చేయలేదని ప్రశ్నించారు. జిల్లా జడ్జికి ఫిర్యాదు చేస్తే వాస్తవాలు అప్పుడే వెలుగులోకి వచ్చేవన్నారు. ఇప్పుడు జడ్జి ఇక్కడి నుంచి బదిలీ కాగానే మళ్లీ ఈ విషయాన్ని తెరపైకి తెచ్చారన్నారు. ఈ కేసు నుంచి తాను ఈనెల 2వ తేదీన తప్పుకున్నట్లు తెలిపారు. అంతేకాకుండా ఫయాజ్ వాదించే కేసుల్లో తాను వాదించననే నిర్ణయం కూడా తీసుకున్నట్లు వెల్లడించారు. తాను పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేస్తున్న కాలంలో ఒక్క అవినీతి ఆరోపణ కూడా లేదన్నారు. నీతి, నిజాయితీగా పనిచేశానని స్పష్టం చేశారు. నీతి నిజాయితీగా పనిచేస్తున్న తన మీద రాజకీయ నిందలు, అవినీతి ఆరోపణలు చేయడం సరైనది కాదన్నారు.

'నారాయణ' ప్రభంజనం

అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులతో నారాయణ కళాశాల అధ్యాపకులు

ప్రజాశక్తి అనంతపురం

ఇంటర్ ఫలితాల్లో నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ప్రతిభను సాధించారు. జూనియర్ ఎంపీసీ విభాగంలో పి.పావని 466, ఎన్.అతికా ఖానం 466 మార్కులు సాధించి జిల్లా టాపర్లుగా నిలిచారు. 465 మార్కులకు పైగా 6 మంది, 464 మార్కులు పైగా 19, 460 మార్కులు పైగా 122 మంది ఫలితాలు సాధించారు. జూనియర్ బైపీసీలో షేక్ ఆఫ్సాన 440 మార్కులు గాను 436 మార్కులు సాధించి జిల్లా టాపర్‌గా నిలిచారు. సీనియర్ ఇంటర్ విభాగంలో ఓలేటి అనుష్క దేవి 991 మార్కులు, షేక్‌పైజా నిఖత 991 సాధించి జిల్లా టాపర్‌గా నిలిచారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థుల్లో 985 పైగా 32 మంది, 980 పైగా 80 మంది విద్యార్థులు, 950 మార్కులు పైగా 475మంది సాధించారు. సీనియర్ బైపీసీ విభాగంలో ఎం.అబిత తేజస్విని 988 మార్కులు సాధించి జిల్లా ఫస్ట్ గా నిలిచింది. డి.నిత్యశ్రీ 986 మార్కులు సాధించి ప్రతిభను కనబరిచారు. ప్రతిభను కనబరిచిన విద్యార్థులు ఇందుకు సహకరించిన సిబ్బంది నారాయణ కళాశాల అనంతపురం కోర్ డీన్ బద్రీనాథ్, డీన్ శ్రీనివాస్ రెడ్డి, అసోసియేట్ డీన్లు వెంకటనారాయణ, సుధాకర్ రెడ్డి, డీజీఎం వెంకట్రామిరెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు శైలజ, హిమబిందు, రవిశంకర్ రెడ్డి, ఓబన్నగౌడ్, శ్రీధర్ బాబు, శిఖామణి, బాలన్న, లక్ష్మన్న, ఎజీఎం చంద్రశేఖర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, కేశవరెడ్డి పాల్గొన్నారు.



ఉదయశ్రీ

కాగ్నిజెంట్ విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి అనంతపురం

ఇంటర్ ఫలితాల్లో నగరంలోని కాగ్నిజెంట్ కళాశాల విద్యార్థిని ప్రతిభ చాటింది. కళాశాలకు చెందిన యాగంటి ఉదయశ్రీ ఇంటర్ మొదటి సంవత్సరంలో 470 మార్కులకు గాను 461 మార్కులు సాధించి సత్తా చాటింది. ఈ సందర్భంగా విద్యార్థిని తల్లిదండ్రులు యాగంటి నారాయణరావు లెక్కల హరిత కాగ్నిజెంట్ కళాశాల యాజమాన్యం అభినందించారు.

బిజెపి పాలనలో ప్రశ్నార్థకంగా లౌకికవాదం

మత ప్రాతిపదికన విడగొట్టే కుట్ర

అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ జెండాతో నిరసన తెలుపుతున్న యునైటెడ్ జెఎసి నాయకులు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

బిజెపి పాలనలో దేశంలో మత రాజకీయాలు చేస్తూ లౌకికవాదాన్ని ప్రశ్నార్థకం చేసిందని పలువురు పేర్కొన్నారు. వక్ఫ్‌బోర్డు సవరణ చట్టాన్ని నిరసిస్తూ యునైటెడ్ జేఏసీ ఆధ్వర్యంలో అనంతపురం నగరంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద భారత జాతీయ పతాకాన్ని చేత పట్టి శనివారం నిరసన తెలిపారు. దేశంలో ప్రమాదంలో పడుతున్న లౌకికవాదం వాదాన్ని కాపాడుకునేందుకు అందరూ ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని వారు పిలుపునిచ్చారు. కులం, మతం పేరుతో ప్రజల మధ్య విభేదాలను తెస్తున్న బిజెపి విధానాలను ఎండగట్టాలన్నారు. వక్ఫ్ బోర్డ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా ప్రజా సంఘాలు ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ సంఘాలు, వివిధ రాజకీయ పార్టీలు, వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు అనంతపురం నగరం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైదానం నుంచి నిర్వహిస్తున్న ర్యాలీని విజయవంతం చేయాలని యునైటెడ్ జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ జేఏసీ నాయకులు సిపిఐ జాఫర్, జడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, సామ్రాట్ మధు మాదిగ, రామాంజనేయులు, నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం, డిప్యూటీ మేయర్ విజయభాస్కర్ రెడ్డి, జిల్లా వక్ఫ్ బోర్డ్ మాజీ ఛైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్, మాజీ ఉర్దూ అకాడమీ ఛైర్మన్ నదీమ్ అహ్మద్, మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ ఎకెఎస్.ఫయాజ్, కార్పొరేటర్ రహంతుల్లా, సిపిఎం వలి తదితరులు పాల్గొన్నారు.

'తేజ జూనియర్ కళాశాల' అత్యుత్తమ ఫలితాలు

991 మార్కులతో స్టేట్ టాపర్‌గా రమ్య

విజయసంకేతం చూపుతున్న తేజ జూనియర్ కళాశాల విద్యార్థులు

ప్రజాశక్తి - అనంతపురం

ఇంటర్మీడియట్ ఫలితాల్లో అనంతపురం 'తేజ జూనియర్ కళాశాల' విద్యార్థులు ప్రభంజనం సృష్టించింది. కళాశాలకు చెందిన రమ్య బైపీసీ విభాగంలో 991 మార్కులు సాధించి స్టేట్ టాపర్‌గా నిలిచింది. సీనియర్ ఇంటర్ బైపీసీలో రమ్య 991, విజయలక్ష్మి 987, ఫాతిమా సుమయా 986, నవనీద్ కష్ణ 986, మానస 984, వినుత 983 మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్ బైపీసీ విభాగంలో రేష్మవి 435, కృష్ణచైతన్య 430, నవనీత 430, అక్షర 429, ప్రజ్ఞ రెడ్డి 427 మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో కీర్తిశ్రీ 465, షమీరా 465, ఇందువర్ధన్ రెడ్డి 464, నారాయణరెడ్డి 464, లోహిత్ రెడ్డి 463, నితిన్ 463, సతీష్‌రెడ్డి 462, వరుణ్ సందేశ్ 462, హరిప్రియ రెడ్డి 462, చంద్రపౌర్ణమి 462, ఎం.కావ్య 462, యశ్వంత్‌రెడ్డి 461, పూజితరెడ్డి 460, హేమంత్‌కుమార్ 460, రాకేష్ 460 మార్కులు సాధించారు. ఇంటర్ ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను తేజ జూనియర్ కళాశాల యాజమాన్యం అభినందించింది. ఈ సందర్భంగా తేజ విద్యాసంస్థల డైరెక్టర్ తేజేశ్వర్ రెడ్డి, ఛైర్‌పర్సన్ ఉమాదేవి మాట్లాడుతూ కళాశాల స్థాపించిన రెండేళ్లలోనే తమ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చూపడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థుల కషి, నిష్ణాతులైన అధ్యాపకుల బోధన కారణంగానే తమ కళాశాలకు ఇంతటి విజయం సాధ్యమైందన్నారు. భవిష్యత్‌లోనూ మరింత మెరుగైన ఫలితాలు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ అనిల్ కుమార్, డైరెక్టర్స్ సాయి చైతన్య, నేత్రవాణి, కోఆర్డినేటర్స్ రాజశేఖర్ రెడ్డి, సోమశేఖరరెడ్డి పాల్గొన్నారు.

హనుమాన్ జయంతి

బొమ్మనహాల్ : మండలంలో హనుమాన్ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు.

IN THE COURT OF THE Ist ADDL.JUNIOR CIVIL JUDG, ANANTHAPURAMU
O.S. No:1469/2023

Between:
Canara Bank.(Rep by its authorized officer, D.Venkata Subbaiah, Branch Manager, Canara Bank, Rapthadu Branch, Rapthadu Mandal,) **...Plaintiff**
And
Gandham Venkata Swamy **...Defendant**

Notice to Defendant

To:
Gandham Venkata Swamy S/o G. Thippaiah, aged 75 years, Hindu, residing at SBI Colony,Near JNTU Ananthapuramu.
పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము 15-05-2025వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
K.Ramesh Babu, Advocate, Ananthapuram. Cell; 9398549442.

IN THE COURT OF THE PRL.JUNIOR CIVIL JUDGE CUM JUDICIAL MAGISTRATE OF FIRST CLASS ANANTHAPURAMU
O.S. No: 827/2023

Between:
Canara Bank Rep by its authorized officer, B.Venkateswara Rao, Branch Manager, Canara Bank, Sarada Nagar Branch, Ananthapuramu,) **...Plaintiff**
And
Shaik Jeelan Rafi **...Defendant**

Notice to Defendant

To:
Shaik Jeelan Rafi S/o Shaik Topi Saab, aged 51 years, Muslim, Residing at D.No. 7-15-B, NTR Colony, Ananthapur Rural.
పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము 06-05-2025వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
K.Ramesh Babu, Advocate, Ananthapuram. Cell; 9398549442.

IN THE COURT OF THE IInd ADDL. JUNIOUR CIVIL JUDGE, ANANTHAPURAMU
O.S. No: 459/2024

Between:
Canara Bank Rep by its Authorized officer, Manager and authhorized officer, Canara Bank, Penakacherla Branch, Garladinne Mandal, Anantapuramu Dist) **...Plaintiff**
And
B. Chandra Sekhar Reddy **...Defendant**

Notice to Defendant

To:
B. Chandra Sekhar Reddy, Aged 62 Years, S/o Pedda Subba Reddy, Residing at Koppalakonda (V), Garladinne (M), Ananthapuramu Dist.
పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము 24-04-2025వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
CHILAMAKURI SREENIVASULU, Advocate, Ananthapuram. Cell: 9490122008.

IN THE COURT OF THE II nd ADDL.JUNIOUR CIVIL JUDGE, ANANTHAPURAMU
O.S. No:1355/2023

Between:
IDBI Bank (Rep by its authorized officer, Branch Head & Authorised officer, IDBI Bank, APSRTC Road, Anantapuramu.) **...Plaintiff**
And
1 Sapthagiri Rhythu Depot Pro: G.Rami Reddy,
2.Chennavaram Thirumala Reddy **...Defendants**

Notice to Defendant No:2

D2:Chennavaram Thirumala Reddy S/o C.Subba Reddy, Age 47 years, D.No.19-3-563, Bhavani Nagar, Ananthapuramu,
పై నెంబరు కేసులో 2వ ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము 07-05-2025వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
CHILAMAKURI SREENIVASULU, Advocate, Ananthapuram. Cell: 9490122008.

IN THE COURT OF THE Ist ADDL.JUNIOR CIVIL JUDGE, ANANTHAPURAMU
O.S. No:286/2023

Between:
State Bank of India, Tilak Road Branch, Anantapuramu.) **...Plaintiff**
And
Sapthagiri Mahila Podupu Sangham, By Its president: D.Sarambi and Others **...Defendants**

Notice to Defendant No:1,2,3,4,5,6,7,8,9 & 10

D1: Sapthagiri Mahila Podupu Sangham, By its president D.Sarambi W/o D.Kullayappa, Muslim, 48 years, House wife, D.No:13-2-857, Sreenivasa Nagar, Anantapuramu.
D2: Sapthagiri Mahila Podupu Sangham, By its Secretary T.Nagaveni W/o Rambabu D.No:13-2-870, Sreenivasa Nagar, Anantapuramu.
D3:B.Vidya W/o B.Ranganath, D.No:18-2-632, Sreenivasa Nagar, Anantapuramu.
D4:D. Parveen w/o D.Khasim, D.No:13-2-859, Sreenivasa Nagar, Anantapuramu.
D5:D.Kullayamma w/o D.Mahabasha, D.No:13-2-859B, Sreenivasa Nagar, Anantapuramu,
D6: B. Yasodha w/o B. Nagaraju, D.No:13-2-927, Sreenivasa Nagar, Anantapuramu.
D7: D.Vannuramma W/o D.Kullayappa D. No:13-2-858B, Sreenivasa Nagar, Anantapuramu,
D8:I.Shabana W/o I. Ethisam, D.No:13-2-865, Sreenivasa Nagar, Anantapuramu.
D9:S.Shanoor W/o S.Shahul, D.No:13-2-923, Sreenivasa Nagar, Anantapuramu.
D10:S.Rajiya W/o Hajivali, D.No:13-2-864, Sreenivasa Nagar, Anantapuramu,
పై నెంబరు కేసులో ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తము 17-06-2025వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
A.Suresh Kumar , Advocate, Ananthapuram. Cell: 9440204098.

దళిత, గిరిజన వాడల్లో కనీస సౌకర్యాలు కల్పించాలి

ప్రజాశక్తి-శింగనమల

దళిత, గిరిజనవాడల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వాలు పరిష్కరించాలని ఐద్వా రాష్ట్ర కోశాధికారి సావిత్రమ్మ డిమాండ్ చేశారు. ఐద్వా, కెవిపిఎస్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన సామాజిక చైతన్య యాత్ర శనివారం మండలంలోని తరిమెల, కల్లమడి గ్రామాల్లో కొనసాగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా పేదల బతుకులు మాత్రం మారడం లేదన్నారు. తరతరాలుగా వివక్షకు గురవుతున్న కులాల్లో ఈనాటికి పేదరికం, నిరక్షరాస్యత తోబుట్టువులుగా కొనసాగుతున్నాయన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, వంటి వెనుకబడిన తరగుతుల్లో చాలామందికి సొంతిళ్లు లేకపోవడం బాధాకరమన్నారు. దళిత, గిరిజన, బలహీనవర్గాల కాలనీల్లో తాగునీరు, రోడ్లు, మురికి కాలువలు, మరుగుదొడ్లు, వీధిలైట్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలలు, శ్మశాన స్థలాలు వంటి కనీస సదుపాయాలు కలిపించలేకపోతున్నారన్నారు. ఈనేపథంలో వాస్తవ పరిస్థితులను పరిశీలించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు గిరి, సూర్యప్రకాష్, రామాంజనేయులు, ప్రజానాట్యమండలి కళాబృందం సభ్యులు శ్రీనివాసులు, కేశన్న, మునెప్ప, పుల్లయ్య, వెంకట, కేశన్న, రాముడు, లక్ష్మీపతి, తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా రాష్ట్ర కోశాధికారి సావిత్రి

శింగనమల మండలంలో మురికి గుంటను పరిశీలిస్తున్న నాయకులు

పెద్దవడుగూరు : ఎస్ఎఫ్ఐ, ఐద్వా, కెవిపిఎస్ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన జీపుయాత్ర శనివారం మండల కేంద్రం మీదుగా సాగింది. ఇందులో భాగంగా దళిత, గిరిజన కాలనీల్లో ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర కోశాధికారి సావిత్రమ్మ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్, వ్యకాసం జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు గిరి, సూర్యప్రకాష్ మాట్లాడుతూ దళిత, గిరిజనవాడల్లో కనీస మౌలిక వసతులు కల్పించకపోవడం బాధాకరమన్నారు. తరతరాలుగా వివక్షకు గురవుతున్న కులాల్లో ఈనాటికీ పేదరికం, నిరక్షరాస్యత కొనసాగడం బాధాకరమన్నారు. భూమిలేని నిరుపేదలకు కనీసం మూడెకరాల భూమి ఇవ్వాలని, ప్రాథమిక పాఠశాలల్లో ఆరోగ్య కేంద్రాలను ప్రభుత్వమే నడపాలని, ఉపాధి హామీ పథకం కింద రోజుకు రూ.600 కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దస్తగిరి, సహాయ కార్యదర్శి మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

గుత్తి : ఎస్ఎఫ్ఐ, ఐద్వా, కెవిపిఎస్ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన జీపుయాత్ర శనివారం సాయంత్రం గుత్తికి చేరుకుంది. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర కోశాధికారి వి.సావిత్రి మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి ఏడు దశాబ్దాలు గడిచినా సమాజంలో పేదల బతుకులు మారడం లేదన్నారు. అధికారంలోకి వచ్చిన నేతలంతా సామాజిక న్యాయం గురించి మాట్లాడడమే కానీ దాన్ని అమలు చేసే వారే లేరన్నారు. ఎస్సీ,ఎస్టీ వెనుకబడిన తరగతుల్లో నేటికీ సొంత ఇల్లు కూడా లేని పరిస్థితులు ఉన్నాయన్నారు. అనేక సమస్యలతో దళిత, గిరిజన సామాజిక తరగతులు అవస్థలు పడుతున్నాయన్నారు. వారి వద్దకు వెళ్లి అనుభవిస్తున్న బాధలను తెలుసుకుని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకే యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వి.నిర్మల, ఐద్వా జిల్లా నాయకులు రేణుక, రేవతి, శ్యామల, చంద్రిక, రామాంజినమ్మ, అశ్విని, కెవిపిఎస్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సిద్ధు, సి.రమేష్, తరిమెల గిరి, భీమేష్, సిఐటియు నాయకులు కె.సూర్యనారాయణ, కె.మహేష్, కె.బాలగంగన్న, సాదిక్, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE ADDL. JUNIOR CIVIL JUDGE, DHARMAVARAM
O.S. No:378/2022

Between:
Andhra Pragathi Grameena Bank MAMILLAPALLI Represented by its Branch Manager **...Plaintiff**
And
Pasupula Narasimhudu and Others **...Defendants**

Notice to Defendant No:6

D6:Pasupula Narayanamma D/o Late P. C. Kadirappa, Agriculture, residing at MARURU, Rapthadu, Mandal, Anantapuram, Dist.
పై నెంబరు కేసులో 6వ ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము 22-04-2025వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
C.KRISHNA REDDY, MA..LL.B., Advocate, Dharmavaram. Cell: 9440253349

IN THE COURT OF THE IIIrd ADDL. JUNIOR CIVIL JUDGE (Excise Court) ANANTHAPURAMU
I.A. No:383/2024 in O.S. No:1028/2024

Between:
Mangala Varalakshmi **...Petitioner/Plaintiff**
And
Kakarla Divakar Naidu **...Respondant/Defendant**

Notice to Respondant

To,
Kakarla Divakarnaidu S/o Late K.P.Rangaiah, Working as School Assistant(Telugu), Rajendra Municipal High school, Anantapuram. Residing at: FLAT No.301, Madhukalash Apartment, Courtroad, Anantapuram.
పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము 23-06-2025వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
Sri.Bodanapati Lakshminarayana , Advocate, Ananthapuram. Cell: 9440289897.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో, అనంతపురం
H.M.O.P. No:253/2024

Between:
బిల్లె పావని **...వాది**
మరియు
కె.ఎస్.వీరేష్ బాబు **...ప్రతివాది**

ప్రతివాదికి నోటీసు

కె.ఎస్.వీరేష్ బాబు తండ్రి కె.ఎస్. పద్మనాభయ్య, ఇంటి నెం.7/109ఎ, భాగ్యనగర్, గుంతకల్లు పట్టణం మరియు మండలం, అనంతపురము జిల్లా.
ఇందుమూలముగా ప్రతివాదికి తెలియజేయడమేమనగా, పై వాది మీ నుంచి విడాకులు కోరుతూ పై పిటిషన్‌ను దాఖలు చేసినారు. మీకు ఎన్నిమార్లు నోటీసులు పంపినసూ చేరనందున, పై కేసును 22-04-2025వ తేదీకి వాయిదా వేసినారు. కావున మీరు సదరు తేదీనాడు ఉదయం 10.30 గంటలకు ఖుద్దునగానీ, వకీలు ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనంతట పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును అని తెలియజేయబడును.
వాయిదా: 22-04-2025
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
ఇట్లు
పి.గోపాల్‌రావు,
పి.సుజాతమ్మ
వాదిపరం న్యాయవాదులు, అనంతపురము.

CHANGE OF NAME

I, **BELLARY ISMAIL SHARIEF** (OLD NAME) **S/o BELLARY AHMED SHARIF** [OLD NAME] I have changed my Name as **BELLARY ISMAIL SHARIF** (New Name) **S/O LATE BELLARY AHMED SHARIF** [New] D.NO. 5/758-A, O.C. colony, Near Good Wills School (E.M.), Gooty R.S., Gooty Mandal, Anantapuram district. Here After My name is known as **BELLARY ISMAIL SHARIF**.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE, ANANTAPURAMU
Tr.O.P. No:43/2024

Between:
S. Sreenivasa Reddy **...Petitioner**
And
P.V. Sivamma @ P. Sivamma and Others **...Respondants**

Notice to Respondant No:5, 9 and 13

R5:S.Lakshmi Narayana Reddy, S/o Late S.Mallaiah, Plot No.8, Bhagyalakshmi House, R & B Defence Enclave, Secunderabad
R9: S.Krishna, S/o Late S. Sreenivasa Reddy, Student No.7 to 9 are Residents of No.46, 1 Cross, Nanjundappa Reddy Garden, Yeshwanthpuram, Bangalore.
R13: S.Padmavati, W/o Late S. Sivareddy, Sinecure, Patodia Spinning Mills, Patancheruvu, Chitakal Post, Medak District, Telangana
పై నెంబరు కేసులో రెస్పాండెంట్స్ అయిన మీ హాజరు నిమిత్తము 15-04-2025వ తేది ఉదయం 10:30 గం॥ లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
V.J.Ravikumar, Advocate, Ananthapuram. Cell: 94404 48591.

దాదాఖలందర్ (987) ఆస్మాహుమేరా (987) రోహిత్ రాయల్ (464) చిన్మయి (464)

ఇంటర్ ఫలితాల్లో శస్త్ర కళాశాల విజయకేతనం

ప్రజాశక్తి-గుంతకల్లు

ఇంటర్ ఫలితాల్లో శస్త్ర జూనియర్ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపిసిలో ఎ.రోహిత్‌రాయల్ (464), కె.చిన్మయి (464), ఎస్.లహరి (464), బైపిసిలో ఎస్. ఇర్ఫానా (431), కె.హన్య (426), సిఇసిలో ఎన్.రాణి (473), బి.కుషాల్ జైన్ (465)మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపిసిలో షేక్ దాదాఖలందర్ (987), ఎస్.అస్మాహుమేరా (987), కె.ఉదయ్‌కుమార్ (983), బైపిసిలో ఎం.షబానాజ్ (993), కె.షబానా (987), సి.భావనా (986), ఎంఇసిలో ఎస్.జునైరాఎంబెర్ (970), సిఇసిలో ఎస్.సాదియా (968), ఎస్.నీమత్ నజీరా (938)మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ఆ కళాశాల కరస్పాండెంట్లు బి.చంద్రశేఖర్, ఎ.వెంకటరమణ మాట్లాడుతూ ఇంటర్ ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు అధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించడం ఆనందంగా ఉందన్నారు. ఇందుకు సహకరించిన అధ్యాపకులు, తల్లితండ్రులకు కృతజ్ఞతలు తెలుపుతూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

'వివేకానంద' విజయదుందుభి

ప్రజాశక్తి-అనంతపురం

ఇంటర్ ఫలితాల్లో నగరంలోని శ్రీ వివేకానంద విద్యా సంస్థల విద్యార్థులు విజయదుందుభి మోగించారు. మొదటి సంవత్సర ఫలితాల్లో ఎంపిసి విభాగంలో చిన్న ఓబుళప్ప 465, ఆపైన 20 మంది విద్యార్థులు సాధించారు. బైపిసిలో 430 పైన ఏడుగురు విద్యార్థులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎంపిసిలో 987 మార్కులు సాధించారు. ఆ పైన 20 మంది, బైపిసిలో 985 మార్కులు వచ్చాయి. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విద్యా సంస్థల కరస్పాండెంట్ కొత్తపల్లి రవీంద్ర చౌదరి, ప్రిన్సిపాళ్లు లక్ష్మీనారాయణ, రామ్‌గోపాల్‌నాయుడు, జెవి రమణ, బ్రహ్మానందరెడ్డి, సంజీవరాయుడు, మెస్ ఇన్‌ఛార్జి మురళీధర్, ఎఒ రాఘవేంద్ర రాజు, సిబ్బంది అభినంధించారు.

విజయకేతనం చూపుతున్న విద్యార్థులు అధ్యాపకులు


కౌసల్య (956) అమిష్‌సత్య (970) కె.విష్ణు (456) కస్యప్ కార్తీక్ (455)

'విజ్ఞాన్' విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి-అనంతపురం సిటీ

ఇంటర్ ఫలితాల్లో విజ్ఞాన్ కళాశాలలో గ్రామీణ విద్యార్థులు అసాధారణ ఫలితాలు సాధించారు. జూనియర్ ఇంటర్‌లో ఎంపిసి విభాగంలో కె.విష్ణుకుమార్ 456, కశ్యప కార్తీక్ 455, శృతి 448, భవన్ ప్రీత్ 442, సుస్మిత 441, యోగేశ్వర్ 442, స్పందన 405, సీసీ విభాగంలో రామ్‌చరణ్‌నాయక్ 408 మార్కులు సాధించారు. అలాగే సీనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో అమీష్ సత్యశర్మ 970, కౌసల్య 956, శిల్ప 953, గణేష్‌కుమార్ 953, గిరిధర్‌నాయుడు 947, ధనలక్ష్మి 945, నాగ మల్లిక 931 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ శివశంకర్, ప్రిన్సిపాళ్లు రమాదేవి తులసీదాస్, సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

వైసిపి పంచాయతీ రాజ్ రాష్ట్ర కార్యదర్శిగా సివి రంగారెడ్డి

గుత్తి : వైసిపి పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా గుత్తికి చెందిన సివి.రంగారెడ్డి ఎంపికయ్యారు. వైసీపీలో సివి.రంగారెడ్డి చురుగ్గా వ్యవహరిస్తుండడంతో పార్టీ అధిష్టానం రాష్ట్ర పంచాయతీ విభాగం సహాయ కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా సివి.రంగారెడ్డి మాట్లాడుతూ వైసీపీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ జెండా ఎగరేలా పాటుపడతానన్నారు. తన నియామకానికి కారణమైన వైసిపి అధినేత జగన్, జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీసాయి విద్యాసంస్థల విజయభేరి

ప్రజాశక్తి-అనంతపురం

యు.హారిక (974) పి.తేజశ్వని (964) పి.చందన (951)

ఇంటర్ ఫలితాల్లో కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా నగరంలోని శారదానగర్‌లో ఉన్న శ్రీసాయి విద్యాసంస్థల్లో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు విద్యాసంస్థల కార్యదర్శి యు.మాధురీ రాజేశ్వరరావు తెలిపారు. సీనియర్ ఇంటర్‌లో బైపిసి విభాగంలో యు.హారిక 974, పి.తేజస్విని 964, ఎంపిసి విభాగంలో పి.చందన 951, జె.హర్షిత 951, పిషాలిని 946, యు.నక్షత్ర 944 మార్కులు సాధించినట్లు తెలిపారు. జూనియర్ ఇంటర్‌లో ఎంపిసి విభాగంలో ఎల్.అవంతిక 447, జి.స్వీటీ 433, కె.వసంత 432, బి.అశ్విత 431, బైపిసి విభాగంలో జి.మానస 411 మార్కులు సాధించినట్లు తెలిపారు.

'గ్లోబల్' విద్యార్థులకు రాష్ట్రస్థాయి ర్యాంకులు

ప్రజాశక్తి-అనంతపురం

అశ్రిత (989) భవ్యశ్రీ (988) శ్రావణి (464) అనూష (464)

ఇంటర్ ఫలితాల్లో గ్లోబల్ విద్యాసంస్థల విద్యార్థులు సత్తా చాటినట్లు అకడమిక్ డీన్ ఆంజనేయులు తెలిపారు. కళాశాలకు చెందిన అష్టకళ శ్రావణి జూనియర్ ఎంపీసీలో 464, అనూష 464, యామిని 464 సాధించినట్లు తెలిపారు. అలాగే తనుశ్రీ 463, శాలిని 463, మేఘన 462, సాయిసుధా 461, వైష్ణవి 460, తేజస్విని 460, బైపిసిలో షరీఫా 433, యశస్విని 431, పూజిత 431 మార్కులు సాధించినట్లు చెప్పారు. సీనియర్ ఇంటర్ ఎంపిసిలో ఆశ్రిత 989, భవ్యశ్రీ 988, స్పందన 988, శివభార్గవి 987, నహియా 986, గిరి దివ్యశ్రీ 985, హంషిత 985, హారిక 981, సుస్మిత 980, ప్రీతి 980, సీనియర్ బైపిసిలో విద్య శ్రీసాయి 977, గ్లాండి 976, యశ్వంత్‌రెడ్డి 976, అనూషా 973, కీర్తన 971 మార్కులు సాధించారు.

రాయదుర్గంలో వాన

ప్రజాశక్తి-రాయదుర్గం

రాయదుర్గంలో శనివారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన చిన్నపాటి వర్షం కురవడంతో మురికి కాలువలు నిండి పొంగిపొర్లాయి. కాలువల్లో చెత్త నిండిపోవడంతో ఎక్కడికక్కడ మురికి నీరు రోడ్లపై ప్రవహించింది. పట్టణంలోని ప్రధాన రహదారిలో మురికి కాలువలో నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న చెత్తా చేదారాన్ని దుకాణదారులు తొలగించారు. అలాగే టి.వీరాపురం గ్రామం వద్ద రాయదుర్గంకనేకల్లు ప్రధాన రహదారిపై పెద్ద చెట్టు నేలకూలి రోడ్డుపై పడింది. ఆ సమయంలో వాహనాలు ఏవి లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. అయితే చెట్టు రోడ్డుకు అడ్డంగా ఉండటంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. దీంతోపాటు రాయదుర్గం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో చెట్టు కొమ్మ విరిగిపడింది.

కొబ్బరి చెట్టుపై పిడుగు

బొమ్మనహాల్ : మండలంలోని కురవల్లి గ్రామంలో బోయ కాకరతోట ఓబులేసు ఇంటి వద్ద ఉన్న కొబ్బరి చెట్టుపై శనివారం పిడుగు పడింది. దీంతో కొబ్బరి చెట్టు కాలిపోయింది. స్థానికులు నీళ్లు పోసి ఆర్పారు.


కొబ్బరి చెట్టుకు అంటుకున్న మంటలను ఆర్పుతున్న దృశ్యం

కొనసాగిన 'శ్రీరామిరెడ్డి' కార్మికుల సమ్మె

నిరసన తెలుపుతున్న కార్మికులు

కళ్యాణదుర్గం రూరల్ : సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం కార్మికులు కళ్యాణదుర్గంలోని శ్రీరామిరెడ్డి పంప్‌హౌస్ వద్ద చేపట్టిన సమ్మె శనివారం కూడా కొనసాగింది. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న వేతనాలు, పిఎఫ్ చెల్లించమంటే కాంట్రాక్టర్ చెల్లించకుండా కక్షసాధింపునకు పాల్పడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు నెలల పిఎఫ్ మాత్రమే చెల్లించి జీతాలు ఇవ్వకుండా సమ్మె విరమణ చేయాలని.. లేదంటే మీకు ఇవ్వాల్సిన వేతనాలు ఇవ్వనని బెదిరింపు సందేశాలు పంపడం బాధాకరమన్నారు. తమ వేతనాలు చెల్లించేంత వరకూ సమ్మె కొనసాగిస్తూనే ఉంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామిరెడ్డి యూనియన్ నాయకులు నరేష్, నరసింహ, రామదాసు, హనుమంతురెడ్డి, తిప్పేస్వామి, ప్రసాద్, మద్రిస్వామి, వెంకటేష్, రామాంజి, తదితరులు పాల్గొన్నారు.

అత్యాచారయత్న బాధితురాలికి పరామర్శ

నార్పల : నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న సఖి కేంద్రంలో చికిత్స పొందుతున్న అత్యాచారయత్న బాధిత బాలికను ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాధిత కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేస్తుందన్నారు. అత్యాచారానికి ప్రయత్నించిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని పోలీసులను ఆదేశించారు. బాధిత బాలిక కుటుంబానికి త్వరలోనే ఇంటి పట్టాను అందజేస్తామని హామీ ఇచ్చారు. దుర్ఘటన జరిగిన మూడు గంటల్లోనే నిందితున్ని పట్టుకుని రిమాండ్‌కు తరలించారన్నారు. మహిళలపై అఘాయిత్యాలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

జోస్ అలుకాస్ షోరూం ప్రారంభం

సందడి చేసిన ఐశ్వర్య రాజేష్

ప్రజాశక్తి-అనంతపురం

ప్రారంభిస్తున్న సినీనటి ఐశ్వర్య రాజేష్

స్థానిక సుభాష్ రోడ్డులో నూతనంగా నిర్మించిన జోస్ అలుకాస్ బంగారు ఆభరణాల షోరూమ్‌ను సినీనటి ఐశ్వర్య రాజేష్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాణ్యమైన బంగారుకు కేరాఫ్ గా జోస్ అలుకాస్ ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందినన్నారు. కస్టమర్లకు నాణ్యమైన సేవలు అందిస్తూ బ్రాంచులను విస్తరించడం సంతోషకరమన్నారు. మగువలు నచ్చే అనేక మోడల్స్ అందుబాటులో ఉంచారని వివరించారు. జోస్ అలుకాస్ మేనేజింగ్ డైరెక్టర్ పాల్ ఆలుకాస్ మాట్లాడుతూ ప్రారంభోత్సవం సందర్భంగా రూ.50వేలు అంతకన్నా ఎక్కువ విలువైన బంగారు ఆభరణాలు కొనుగోలుపై ఉచితంగా బంగారు నాణేన్ని అందిస్తున్నట్లు చెప్పారు. అదనంగా 8 గ్రాముల బంగారంపై రూ.2000 తగ్గింపును పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బుల్లితెర నటులు, నగర ప్రముఖులు పాల్గొన్నారు.

వైసిపి విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా హనుమంతురెడ్డి

అనంతపురం : కూడేరు మండలంలోని నారాయణపురానికి చెందిన హనుమంతురెడ్డి వైసిపి విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించేందుకు సహకరించిన వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వంశీయాదవ్



గుంతకల్లు : వైఎస్ఆర్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వంశీయాదవ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ప్రజాశక్తి ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు వైసిపి అధినేత జగన్, జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు అయినా నేటికీ తల్లికి వందనం పథకాన్ని అమలు చేయలేదన్నారు. కేజీ నుండి పీజీ వరకూ ఉచిత విద్య మెగా డిఎస్సీ హామీలని గాలికి వదిలేసిందన్నారు. విద్యార్థులకు ఇచ్చినా ప్రతిహామీ నెరవేర్చే వరకూ విద్యార్థుల పక్షాన పోరాటాలు చేస్తామన్నారు.

పంట పొలాల పరిశీలన

ఉరవకొండ : జింకల కారణంగా నష్టపోయిన రైతుల పొలాలను అటవీ శాఖ, వ్యవసాయ అధికారులు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా విడపనకల్ మండల పరిధిలోని కొట్టాలపల్లి గ్రామంలో రైతులు సాగ ఎచేసిన వివిధ రకాల పంటలు జింకల బెడదతో పూర్తిగా పంట పొలాలన్ని నష్టపోయినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు తమకు జింకల నుంచి నష్టం కలగకుండా శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. అటవీశాఖ అధికారులు స్పందిస్తూ పంట నష్టపై నివేదికలు తయారు చేసి పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పెన్నయ్య, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ కరీముల్లా, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ ప్రవీణ్‌కుమార్, ఎఇఒ రాఘవేంద్ర, విఆర్ఒ రంగప్పనాయుడు, ఎంపిఇఒ శివలత, రైతులు ఓబుళనాయుడు, రైతులు పాల్గొన్నారు.

అకాల వర్షం.. అన్నదాతకు ఆగని వెతలు..!

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి



అకాల వర్షం ఈ వారంలోనూ జిల్లానూ వీడలేదు. అంతకు మునుపు తాడిపత్రి, శింగనమల ప్రాంతాల్లో పంటలకు నష్టం చేకూర్చగా, ఈ వారంలో పడిన వర్షం రాయదుర్గం, కళ్యాణదుర్గం ప్రాంతాల్లో నష్టాలను మిగిలిచ్చింది. గాలివానకు చేతికొచ్చిన పంటలు దెబ్బతింటున్నాయి. ప్రధానంగా ఉద్యానవన పంటలకు తీరని నష్టం సంభవిస్తోంది. గతేడాది కూడా ఇద రకంగా అకాల వర్షాలు రైతులకు నష్టాలు మిగిల్చాయి ఇప్పుడు అదే పరిస్థితి ఉండటంతో ప్రధానంగా అరటి రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. అసలే ధరలేదని గుబులు చెందుతున్న తరుణంలో అకాల వర్షాలతో పంట చేతికొచ్చిన సమయంలో గాలివాన దెబ్బకు నేలకొరిగిపోతున్నాయి. ఉన్న పంటకు కూడా గాలివాన వలన ఎక్కడ నష్టం సంభవిస్తుందోనని ధర తక్కువైనా పంటను అమ్ముకునేందుకు రైతులు సిద్ధపడుతున్నారు. ఇప్పుడు రెండు రకాలుగానూ రైతులు నష్టపోతుండటం గమనార్హం. ప్రభుత్వాలు గిట్టుబాటు ధరలు కల్పిస్తామని ప్రకటించడం మినహా రైతుకు లాభం చేకూర్చే చర్యలేవి తీసుకోవడం లేదన్న విమర్శలున్నాయి. ఇప్పటికైనా పంటనష్ట పరిహాంలను తేల్చి రైతులను ఆదుకునే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ఇంకో వైపు వచ్చే నెల సీజన్ ప్రారంభం కానుంది. రైతు భరోసాను ప్రభుత్వం ఈఖరీఫ్ ప్రారంభానికి ముందు అయినా ఇస్తుందా లేదా అని రైతులు ఎదురు చూస్తున్నారు.

ఈ వారంలో వైఎస్.జగన్మోహన్‌రెడ్డి పర్యటనకు సంబంధించిన రాజకీయ వేడి తగ్గలేదు. ఆయన వచ్చి వెళ్లినప్పటి నుంచి అధికార టిడిపి, ప్రతిపక్ష వైసిపి మధ్య మాటల యుద్ధం కొనసాగుతూనే ఉంది. మధ్యలో ఎస్ఐ సుధాకర్ యాదవ్ స్పందించడంతో పోలీసులు కూడా ఈ వ్యవహారంలో కొంత జోక్యం చేసుకుని పోలీసు అధికారుల సంఘం కూడా మాట్లాడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఇలా ఈ వారంలో రాజకీయ దుమారం పెద్దఎత్తునే రేగింది. మాజీ ఎంపి గోరంట్ల మాధవ్ గుంటూరులో అరెస్టు అయ్యారు. కియాలో కంపెనీలో ఇంజన్ల దొంగతనం జాతీయంగానే చర్చనీయాంశమైంది. 900 ఇంజన్లు కంపెనీలో దొంగతనం గుర్తైనట్టు వార్తలుగుప్పుమన్నాయి. ఆ సంస్థ యాజమాన్యం మాత్రం ఇప్పటి వరకు ఎటువంటి ప్రకటనా వెలువరచలేదు. పోలీసు అధికారులు మాత్రం పూర్తి స్థాయి విచారణ చేపట్టి దొంగలను పట్టేస్తామని చెబుతున్నారు. విచారణ పూర్తయి అసలు దోషులు ఎప్పటిలోపు బయటకు వస్తారో చూడాల్సి ఉంది. ఇక ఈ వారంలో చోటు చేసుకున్న మరో ప్రధానమైన అంశం పోలీసులు వేదిస్తున్నారని తాడపత్రిలో ఒక బంగారు వ్యాపారి ఆత్మహత్య చేసుకోవడం చర్చనీయాంశమైంది. అంతకు మునుపు వారంలో మడకశిరలో బంగారు వ్యాపారి అప్పుల బాధతో కుటుంబమంతా చనిపోవడం జరిగింది.

శస్త్రచికిత్స అనంతరం వైద్యులు, నిర్వాహకులు

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

శింగనమల : మండల పరిధిలోని పెరవలి గ్రామంలో గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభిస్తోంది. రాయలసీమ అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరిక గంగిరెడ్డి సూర్యారెడ్డి సౌజన్యంతో బాజీ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ రామిరెడ్డి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీ నుంచి వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శంకర్ నేత్రాలయ (మేసు) పుట్టపర్తి వైద్యులు శంకర్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అరుల్ కుమార్,ప్రాజెక్ట్ మేనేజర్ భానుప్రకాష్‌రెడ్డి, తదితరులు ప్రజలకు కంటి పరీక్షలు చేస్తున్నారు. రోజూ కనీసం 100 నుంచి 120 మంది వరకూ వైద్య పరీక్షలు చేయించుకుంటు న్నారు. శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి ఇక్కడే ఆపరేషన్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా బాజీ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ రామిరెడ్డి గారి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ వరకూ వైద్య శిబిరం కొనసాగుతుందన్నారు. రోజూ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైద్య పరీక్షలు చేయించుకునే వారితోపాటు సహాయకులకు భోజన సౌకర్యం ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఈ అవకాశాన్ని పెరవలితోపాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు 20 మంది వైద్య బృందం సభ్యులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో గ్రామీణ విద్యార్థుల ప్రతిభ

పెద్దవడుగూరు : ఇంటర్ ఫలితాల్లో మండలంలోని గ్రామీణ ప్రాంత విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. మండలంలోని చిత్రచేడుకు చెందిన దేవరింటి అర్చన అనంతపురంలోని సీవిఆర్ కళాశాలలో ఇంటర్ చదువుతూ 985 మార్కులు సాధించింది. దీంతో అర్చన గతంలో పదో తరగతి చదివిన జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధుసూదనరెడ్డి, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే పెద్దవడుగూరుకు చెందిన సూర్యనారాయణ కుమార్తె తేజశ్వని కురుగుంటలో చదువుతూ 940 మార్కులు సాధించింది.

మేయర్.. అవగాహనతో మాట్లాడు..!

అనంతపురం కలెక్టరేట్ : మేయర్ మహమ్మద్ వసీ అవగాహనతో మాట్లాడాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో సూచించారు. ఆర్‌అండ్‌బి అతిథి గృహానికి సంబంధించిన తాళాలు ఇవ్వలేదంటూ తనపై దుష్ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ ఆరోపణలు చూస్తుంటే మేయర్‌కు మైండ్ పని చేస్తోందా.. లేదా.. అనే అనుమానం కలుగుతోందన్నారు. ముస్లిం కమిటీలతో కలిసి వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకగా ప్రెస్‌మీట్ నిర్వహించేందుకు ఆర్‌అండ్‌బి అతిథి గృహం అడగా ఎమ్మెల్యే ఇవ్వొద్దని చెప్పారని కట్టు కథ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఆర్‌అండ్‌బి అతిథి గృహం నిర్వహణతో తనకేంటి సంబంధం అన్నారు. నగర ప్రథమ పౌరుడు ఇంత అవివేకంగా ఉండటం సరికాదన్నారు. మేయర్ వాస్తవాలు తెలుసుకుని, అవగాహనతో వ్యవహరించాలన్నారు.

50శాతం రాయితీని వినియోగించుకోండి

కళ్యాణదుర్గం రూరల్ : ఈనెలాఖరులోపు పన్ను చెల్లింపుదారులు పన్నులు చెల్లించి 50శాతం రాయితీని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెలాఖరు వరకూ పాత బకాయిలైన ఇల్లు, ఖాళీ జాగా పన్నులు చెల్లిస్తే 50 శాతాన్ని వడ్డీమాఫీని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. కావున పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షునికి సన్మానం

అనంతపురం రూరల్ : అనంతపురం అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నికైన న్యాయవాది గురుప్రసాద్‌ను శనివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ధర్మవరపు బాలాజీ, ఆలమూరు సూరి, మారినేని లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-శింగనమల

ఇంటర్మీడియట్ ఫలితాల్లో మండల కేంద్రంలోని కెజిబివి విద్యార్థులు అత్యున్నత ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపాల్ గీతారాణి తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలకు 29 మందికి 21 మంది ఉత్తీర్ణత సాధించగా బి.భూమిక 455 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. వి.నక్షత్ర 427, కె.వైష్ణవి 403 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 22 మందికి 14 మంది విద్యార్థినులు ఉత్తీర్ణత సాధించగా జె.యమునాకుమారి 877, ఎస్.భవ్య 827 మార్కులు సాధించినట్లు తెలిపారు.

బొమ్మనహాల్ : మండలంలోని ప్రభుత్వ జూనియర్, ఫ్రెర్ కళాశాల, కేజీబీజీ కళాశాలల్లో విద్యాభ్యాసం పొందుతున్న బాలికలు పైచేయి కనబరిచారు. కేజీబీజీలో మొదటి సంవత్సరం 30, ద్వితీయ సంవత్సరం 32, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం 142, రెండో సంవత్సరం 192 మంది ఉత్తీర్ణత సాధించారు. కెజిబివిలో లావణ్య 854, లక్ష్మి 824, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శ్రావణి 961, దీపిక 955 మార్కులు సాధించినట్లు కేజీబీజీ ప్రిన్సిపాల్ కమలమ్మ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మోహన్‌కుమార్ తెలిపారు.

నార్పల : సీనియర్ ఇంటర్ ఫలితాల్లో 70 మంది పాసై 78 శాతం ఫలితాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ బాలప్ప తెలిపారు. సాయికుమార్ 927 మార్కులతో కళాశాల టాపర్‌గా నిలిచినట్లు తెలిపారు. బైపిసిలో లహరి 918, ఎంపిసిలో మోహన్‌రెడ్డి 883 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరంలో ఎంపిసిలో పునర్విక 433, కీర్తన 427, బైపిసిలో ఆశా 356 మార్కులు సాధించినట్లు తెలిపారు. అలాగే కెజిబివిలో ద్వితీయ సంవత్సరంలో 97, ప్రథమ సంవత్సరంలో 66శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రత్యేక అధికారి నిర్మల తెలిపారు. ప్రణీత 458, మనీషా 456, చరణ్ 438 మార్కులు సాధించారు. అలాగే ద్వితీయ సంవత్సరంలో జయశ్రీ 909 మార్కులు సాధించినట్లు తెలిపారు. శ్రీచరిత 971, గీత 962 మార్కులు సాధించారు.

పుట్లూరు : ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో స్థానిక ఆదర్శ పాఠశాల విద్యార్థులు 81 శాతం ఉత్తీర్ణత సాధించారు. పాఠశాలలో మొత్తం 50 మంది పరీక్షలు రాయగా 50 పాసైనట్లు ఎంఇఒ శ్రీదేవి, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఓబుల్‌రెడ్డి తెలిపారు. ఇక ద్వితీయ సంవత్సర ఫలితాల్లో 35 మందికి 29 పాసై 83 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. జూనియర్ ఇంటర్‌లో ఎంపిసిలో ఎ.జనార్ధన 456, బైపిసిలో ఎం.కళ్యాణి 427, ఎంఇసిలో ఎం.సింధు 467, సిఇసిలో ఎన్.జోష్న 449 మార్కులు సాధించారన్నారు. సీనియర్ ఇంటర్‌లో ఎంపిసిలో గౌతమి, వీరమానస 878, బైపీసీలో ఎం.మహిత 967, సిఇసిలో జోష్న 950 మార్కులు సాధించారన్నారు. ఇకపోతే కస్తూరిబా పాఠశాలలో మొదటి సంవత్సరం 25 మందికి 18, సెకండ్ ఇయర్‌లో 16 మందికి 13 మంది ఉత్తీర్ణత సాధించారు. ఫస్ట్ ఇయర్ బైపిసిలో పావని 394, సీనియర్ ఇంటర్‌లో వరలక్ష్మి 928 మార్కులు సాధించినట్లు తెలిపారు.

రాయదుర్గం : ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో రాయదుర్గంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో 72 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ దండు విజయభాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ ఫలితాల్లో రాయదుర్గంలోనే అత్యుత్తమ ఫలితాలను సాధించిన ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు విజయదుందుభి మోగించారన్నారు. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 72 శాతం ఉత్తీర్ణత సాధించారు. టి.తస్లీమ్ 970, బైపిసిలో కె.నాగేశ్వరి, వి.ప్రవళిక 938 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఆర్ట్స్ విభాగంలో బి.నందిని సిఇసిలో 879, ఎన్.కృష్ణవేణి 861 మార్కులు సాధించినట్లు తెలిపారు. బైపిసి విభాగంలో ఎస్.టాన్‌జిలా 418, పి.షాహినా 409, సి.సౌమ్య 403, ఎంపిసిలో ఎం.జాహ్నవి 425, సంధ్య 422, పి.సంజన 413, సిఇసి, హెచ్ఇసి విభాగాల్లో బి.అర్పిత 448, పి.మేఘన 441, జి.మంజుల 429 మార్కులు సాధించారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 72 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ టి.విజయలక్ష్మి తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో 212 మంది పరీక్షలు రాయగా 151 మంది ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. మొదటి సంవత్సరంలో 266 మంది పరీక్షలు రాయగా 78 మంది ఉత్తీర్ణులయ్యారు. వృత్తి విద్యాకోర్సుల్లో 305 మంది పరీక్షలు రాయగా 42 మంది ఉత్తీర్ణులయ్యారు. వీరిలో సెరికల్చర్ విభాగంలో జి.వినోద 928 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచింది.

ఉరవకొండ : ఉరవకొండలోని కెజిబివిలో పేదింటి విద్యా కుసుమాలు విరిశాయి. ఇంటర్ మొదటి సంవత్సరంలో 29 మంది ఉత్తీర్ణత సాధించి 80.5, రెండవ సంవత్సరంలో 35మంది పాసై 97.2 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎం.ధనలక్ష్మి తెలిపారు. ఆర్.భార్గవి 942, జి.శిరీషా 937, మొదటి సంవత్సరంలో ఆర్.దీపిక 481, ఎం.వర్షిత 475 మార్కులు సాధించినట్లు తెలిపారు.

ఆత్మకూరు : ఇంటర్ ఫలితాల్లో మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. దినేష్ తేజ 931, ఈశ్వర్ 916, వెన్నెల 409, షాషావలి 378 మార్కులు సాధించినట్లు ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ శంకరయ్య తెలిపారు

గార్లదిన్నె : ఇంటర్ ఫలితాల్లో గార్లదిన్నె కెజిబివి విద్యార్థినులు ప్రతిభ కనబరిచారు. మొదటి సంవత్సరం 34 విద్యార్థినులు పాలై 85, ద్వితీయ సంవత్సరంలో 22 మంది పాసై 76 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కెజిబివి ప్రిన్సిపాల్ ఎ.నాగసత్య తెలిపారు. వీరిలో సృజన 906, మనీషా 901, శిల్ప 472, ఝాన్సీ 467 మార్కులు సాధించినట్లు తెలిపారు.

పామిడి : ఇంటర్ ఫలితాల్లో పామిడి కస్తూరి బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థినులు ప్రతిభ కనపరిచారు. మొదటి సంవత్సరం ఫలితాల్లో 15 మంది, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 17 మంది పాసైనట్లు ప్రిన్సిపాల్ సౌభాగ్యలక్ష్మి తెలిపారు. వీరిలో హెచ్.సౌమ్య 856, ఆర్.శ్రావణి, బి.నందిని 408, పి.రుచిత 397 మార్కులు సాధించినట్లు తెలిపారు.

రాయదుర్గం : ఇంటర్ ఫలితాల్లో పట్టణంలోని కస్తూరిబా బాలికల పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపాల్ ఎస్.శిల్ప తెలిపారు. మొదటి సంవత్సరం 90శాతం, ద్వితీయ సంవత్సరం 97.2 శాతం ఫలితాలు సాధించినట్లు తెలిపారు. వీరిలో డి.బషీరా 970, కె. కీర్తి 969, వి.వైష్ణవి 489, హెచ్.అక్షయ 488, బి.వెన్నెల 473 మార్కులు సాధించినట్లు తెలిపారు.

బెలుగుప్ప : మండల కేంద్రంలోని కెజిబీవీలో ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపాల్ నవరత్నబాయి తెలిపారు. మొదటి సంవత్సరంలో 88 మంది పాసై 80 శాతం, ద్వితీయ సంవత్సరంలో 28 మంది పాసై 97 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. వీరిలో ఎం.జూలీ 909, వై.పవిత్ర 890, బి.మేఘన 884, చిన్మయి 405, లలిత 400 మార్కులు సాధించినట్లు తెలిపారు.

యల్లనూరు : ఇంటర్ ఫలితాల్లో యల్లనూరు కస్తూరి బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థినులు ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపాల్ లక్ష్మి తెలిపారు. మొదటి సంవత్సరంలో 12 మంది పాసై 57 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో 21 మంది విద్యార్థినులు పరీక్షలు రాయగా కేవలం ఇద్దరు మాత్రమే పాసైనట్లు తెలిపారు. వీరిలో సి.శివకుమారి 423, ఎం.రేఖ 417, ఎం.యోగిరత్న 372 మార్కులు సాధించారన్నారు.

పామిడి : ఇంటర్ ఫలితాల్లో పామిడి ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనపరిచినట్లు ప్రిన్సిపాల్ అరుణయాదవ్ తెలిపారు. మొదటి సంవత్సరం 57 మంది, ద్వితీయ సంవత్సరంలో 51 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. వీరిలో శిరీషా 890, గ్లోరీ 869, నవని 816, సహిన్ 799, అంజుమ్ 439, నస్రీన్ 451, శ్రీలేఖ 398, కుమ్మర శ్రావణి 418 మార్కులు సాధించారు.

అలాగే పామిడి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపాల్ సుభద్రమ్మ తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం 37 శాతం, ద్వితీయ సంవత్సరంలో 67 శాతం మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. వీరిలో ఎంపిసిలో సి.లావణ్య 913, సిఇసిలో వి.ఈశ్వర్ 894, బైపిసిలో సమ్రాజ్ 980, మార్కులు సాధించినట్లు తెలిపారు.

శ్రీవారిని దోచుకున్న 'భూమన'

టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్

ప్రజాశక్తి-అనంతపురం

గతంలో టిటిడి ఛైర్మన్‌గా శ్రీవారి ఆలయంలో నిట్టునిలువునా దోచుకున్న తిరుపతి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి ఇప్పుడు గోశాలపై అసత్య ఆరోపణలు చేస్తూ భక్తుల మనోభావాలు తీవ్రంగా దెబ్బతీస్తున్నారని టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు అన్నారు. శనివారం నగరంలోని టిడిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి ఐదేళ్ల పాలనలో తిరుమల పవిత్రతను మంటగలిపారన్నారు. శ్రీవారి భక్తులు అసహ్యించుకున్నారన్నారు. అయితే టిటిడి గోశాలలో 100 గోవులు మృతి చెందాయని భూమన కరుణాకర్ రెడ్డి అసత్య ఆరోపణలు చేసి టిటిడి పవిత్రతను దెబ్బతీయాలనే ప్రయత్నం చేయడం భక్తులను అవమానించడమే అన్నారు. టిటిడిని అడ్డగోలుగా దోచుకుని శ్రీవారి సంపదను కొల్లగొట్టి నేడు హిందూధర్మం, సనాతనధర్మం గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. టిటిడి గోశాలలో గోవుల సంరక్షణ కోసం 260 మందికిపైగా సిబ్బంది పని చేస్తూ 2,668 గోవులను కంటికి రెప్పలా చూసుకుంటున్నారన్నారు. తిరుమల పవిత్రతపై అసత్య ప్రచారాలు చేస్తున్న వైసీపీ నాయకులపై పోలీసులు కేసులు పెట్టి విచారణ చేయాలని కోరారు.

టిడిపి కుటుంబ సభ్యులను వేధించిన నాయకుల అంతు చూస్తా : విప్

ప్రజాశక్తి-రాయదుర్గం

2019-24 మధ్యకాలంలో టిడిపి నాయకులు, కార్యకర్తలను వేధించిన వైసిపి నాయకుల అంతు చూస్తామని విప్ కాలవ శ్రీనివాసులు హెచ్చరించారు. శనివారం పట్టణంలోని సీతారామాంజనేయ సత్రంలో టిడిపి సభ్యత్వ నమోదు పొందిన వారికి కార్డులు అందజేశారు. ఈ ఆయన మాట్లాడుతూ గత వైసిపి ఐదేళ్ల నిరంకుశ పాలనలో అనేకమంది టిడిపి నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించడంతోపాటు, జైలు పాలు చేశారన్నారు. తనతోపాటు టిడిపికి చెందిన అనేకమందిపై కేసులు నమోదు చేసి వేధించారన్నారు. అలాంటి నాయకులను వదిలి పెట్టేది లేదన్నారు. చట్ట ప్రకారం దోషులకు శిక్ష పడుతుందన్నారు. కాగా పార్టీ సభ్యత్వ నమోదు ప్రపంచస్థాయిలో ఒక రికార్డు కాగా రాయదుర్గం నియోజకవర్గంలో 60 వేల సభ్యత్వ లక్ష్యం కాగా 78,552 మంది సభ్యులను, 11 మంది శాశ్వత సభ్యులను చేర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోహన్‌రెడ్డి, లాలెప్ప, పురుషోత్తం, నాగరాజు, హనుమంతరెడ్డి, హనుమంతు, గిరి మల్లప్ప, క్లస్టర్ ఇన్‌ఛార్జి సన్నన్న, ప్రతినిధులు భారతి, ప్రశాంతి, మల్లికార్జున, ఉస్మాన్, ఇనాయత్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన జాతీయ సదస్సు

అనంతపురం : నగరంలోని ఎస్వీ డిగ్రీ, పిజి కళాశాలలో 'బిజినెస్ ఎడ్యుకేషన్ ఇన్ డిజిటల్ ఎరా ఎమర్జింగ్ ఇష్యూస్ అండ్ ఛాలెంజస్ ఎ హెడ్'పై కామర్స్, మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించిన జాతీయ సదస్సు శనివారం ముగిసింది. ఈ సందర్భంగా కళాశాల వైస్‌ఛైర్మన్ సి.చక్రధరరెడ్డి విద్యార్థుల విజయంలో సాంకేతికత పాత్ర ప్రాముఖ్యతను క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కెయు రిటైర్డ్ ప్రొఫెసర్ ఎవి రమణ, ఎంబిఎ విభాగాధిపతి ప్రొఫెసర్ పి.మురళీకృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ఎవి ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ టి.శ్రీనివాసులు, ఎ.శ్రీనాథ్, కాన్ఫరెన్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ టి.వినయ్‌కుమార్, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.